# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 30 అక్టోబర్ 2024 తెలంగాణ ప్రాంతీయం




## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

- నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ
- సర్వే నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను కలెక్టర్లు పకడ్బందీగా పూర్తి చేయాలి
- సర్వే షెడ్యూల్‌పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**జగిత్యాల, అక్టోబర్ 29 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సమీక్షించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సామాజిక, ఆర్థిక ,విద్య ,ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, తీసి ఎస్సీ ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల వారికి మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరణ జరగాలని, దానికి తగిన విధంగా ప్లాన్ తయారు కావాలని అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్‌లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామం మండల జిల్లా సాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని, సి.ఆర్.పీ, గెస్ట్ టీచర్ల సేవలు తీసుకోవచ్చని అన్నారు.150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్‌లను అప్ డేట్ చేయాలని, ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ

## క్రీడలపై కొరవడిన ఆసక్తి...



చదివికే పరిమితం... ర్యాంకులే ప్రపంచం...

వ్యాయామ ఉపాధ్యాయుల కొరత ..

విద్యార్థులను ప్రోత్సహించేందుకు క్రీడా తరగతులు

ఆటలాడెందుకు సమయం లేదంటున్న విద్యార్థులు

...విద్యార్థుల పై ప్రభావితం చూపుతున్న సెల్ ఫోన్...

**కోదాడ, అక్టోబర్ 29 (నినాదం న్యూస్):** ఈ ర్యాంకుల ప్రపంచంలో విద్యార్థులు క్రీడలు ఆడలేని పరిస్థితి. మంచి ర్యాంక్ రావాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులు లక్షలు పెట్టి చదివిస్తున్న విద్యార్థి మానసిక ఎదుగుదల మాత్రం కనిపించడం లేదు. చదువు ఒక్కటే విద్యార్థి జీవితంలో భాగం కాదు క్రీడలో కూడా తప్పనిసరి. కానీ తల్లిదండ్రులు అవి మరిచారు కేవలం చదివే ప్రపంచం అనేలా విద్యార్థిని తయారు చేస్తున్నారు. విద్యార్థి దశలోనే క్రీడల్లో రాణిస్తే పెంపొందించుకుంటే అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయికి ఎదగవచ్చు ప్రభుత్వాలు కూడా విద్యార్థులలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటుంది చదువులోనే సమయాన్ని వెచ్చిస్తున్న విద్యార్థులు క్రీడల పట్ల అంతగా ఆసక్తి చూపటం లేదు. గ్రామాలలో ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణాలు అంతగా వినియోగించుకోవడం లేదు క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యతమిస్తున్నప్పటికీ విద్యార్థులు ఆశించిన స్థాయిలో స్పందించడం లేదు పాఠశాలలో సరిపడా ఆట స్థలాలు లేకపోవడం వ్యాయామ ఉపాధ్యాయులకు కూడా సరిపడా లేకపోవడంతో విద్యార్థులు క్రీడలలో వెనకబడిపోతున్నారు. పాఠశాలలో క్రీడలను ప్రోత్సహించేందుకు గాను వ్యాయామ పిరియడ్ను కేటాయించారు. సదరు పిరియడ్లో విద్యార్థులకు క్రీడలను నేర్పించాలి. వివిధ క్రీడలను వ్యాయామ ఉపాధ్యాయులు ప్రాక్టీస్ చేయించాలి. సరైన క్రీడాస్థలాలు లేకపోవడంతో విద్యార్థులను క్రీడలలో వెనకబడేటట్లు చేస్తుంది. ప్రతిరోజు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో గంట సేపు క్రీడలను నిర్వహించేందుకుగాను ప్రత్యేక పీరియడ్ నిర్ణయించారు. తప్పనిసరిగా అమలు చేయాలని జిల్లా శాఖ అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 3210 ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయి 5215 ప్రైవేట్ పాఠశాలలో ఉండగా లక్షల సంఖ్యలో విద్యార్థులు చదువుకుంటున్నారు వ్యాయామ ఉపాధ్యాయులు మాత్రం తక్కువ సంఖ్యలో ఉండడంతో విద్యార్థులు క్రీడలలో వెనకబడి పోతున్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలలో కొన్ని ప్రైవేటు పాఠశాలలో ఆట స్థలాలు సరిగ్గా లేవు. దీంతో విద్యార్థులు క్రీడల పట్ల అంతగా ఆసక్తి చూపడం లేదు. బాల్యంలో ఆటలు ఆడితేనే -మిగతా 2లో

### విద్యార్థులకు పోలీసు వీధుల పట్ల

## అవగాహన కోసమే ఓపెన్ హౌజ్

- కాటారం డీఎస్పి రామ్మోహన్ రెడ్డి

**కాటారం అక్టోబర్ 29 నినాదం న్యూస్**

విద్యార్థులకు పోలీసు వీధుల పట్ల అవగాహన కోసమే ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కాటారం డీఎస్పి రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం కాటారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్‌లో గారెపల్లి లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఓపెన్ హౌస్‌లో ఆయుధాల పనితీరును డీఎస్పి వివరించారు. స్వయంగా పిల్లలకు పోలీసులు ఉపయోగించే ఆయుధాల గురించి, బీడీ టీమ్ ఎక్విప్మెంట్, నూతన చట్టాల గురించి, షీ టీమ్స్, భరోసా సెంటర్స్ గురించి, కమ్యూనికేషన్ సిస్టం గురించి, ఫింగర్ ప్రింట్ డివైస్ ల వల్ల కలిగే ఉపయోగాల గురించి, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి వివరించారు పోలీసులు చేపట్టిన షీ టీమ్స్, ట్రాఫిక్ రూల్స్ నిబంధనలు ఇతరత్రా వివరాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాటారం సిఐ నాగార్జున రావు, ఎస్సై మ్యాక అభినవ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## జైనూర్ ఘటన నిందితునిపై పిడి యాక్ట్ నమోదు

### జిల్లా ఎస్పీ డివీ శ్రీనివాస్ రావు

**ఆసిఫాబాద్ అక్టోబర్ 29(నినాదం న్యూస్)** జైనూర్ ఘటన నిందితునిపై పిడి యాక్ట్ నమోదు చేశామని, తరచూ నేరాలను చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కల్పించే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జైనూర్ ఆదివాసి మహిళపై గత నెలలో జరిగిన హింసాత్మక దాడిలో నిందితుడైన ముగ్ధంపై పీడి ఆక్ట్ నమోదైనట్లు తెలిపారు. నిందితులకు కఠినమైన శిక్షలు విధించే విధంగా జిల్లా పోలీసు యంత్రాంగం ముక్తకంఠంతో విధులు నిర్వర్తిస్తుందని తెలిపారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమే , తప్పు చేసిన ప్రతి ఒక్కరికి న్యాయస్థానం నందు శిక్షలు విధించబడతాయని తెలిపారు. పిడి యాక్ట్ నమోదు చేస్తూ నేరాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ తెలుపుతూ, జైనూర్ ఘటన నిందితుడిపై



చర్లపల్లి జైలు నందు ధ్రువీకరణ పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. పీడి ఆక్ట్‌లు నమోదు చేయడం వల్ల నేరాలు తగ్గుముఖం పడతాయని తెలిపారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకోలేరని, ప్రజలు ఎవరు కూడా చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోవద్దని ఎస్పీ తెలిపారు.

# 3న కరీంనగర్‌లో మాలలు ఐక్యత సదస్సు

**- మాలల ఐక్యత అభివృద్ధి కోసం కమిటీ నియామకం**
**- మాలల ఐక్యత అభివృద్ధి కమిటీ సలహాదారు కొరివి వేణుగోపాల్**



**కరీంనగర్, అక్టోబర్ 29(నినాదం న్యూస్)**
మాలల ఐక్యత అభివృద్ధి కోసం ఒక కమిటీని నియమించడం జరిగిందని, మాలల ఐక్యత అభివృద్ధి కన్వీనర్‌గా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జనార్ధన్, కో కన్వీనర్‌లుగా మాజీ కార్పొరేటర్లు అర్షమల్లేశం గంట శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారని మాలల ఐక్యత అభివృద్ధి కమిటీ సలహాదారులు కొరివి వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్, ఈసారి జనార్ధన్, కో కన్వీనర్ లు. అర్ష మల్లేశం, గంట శ్రీనివాస్‌లు మాట్లాడుతూ 40 సంవత్సరాల నుండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ రంగంలో కూడా మాలలకు అందలేదన్నారు. గత 20 సంవత్సరాల నుండి విద్య ఉద్యోగ రంగాలలో చాలా వెనుకబడి పోయామని అని తెలిపారు. ఇదంతా గణాంకాల ఆధారంగా చెప్తున్నమన్నారు. కనుక రాబోయే రోజుల్లో విద్య వైద్యం ఉపాధి వ్యాపారం సాంకేతిక రాజకీయ రంగాలలో మాలలు అందరు ఏకమై ముందుకు వెళ్లే విధంగా ఈ కమిటీ పని చేస్తుందన్నారు. నవంబర్ 3న కరీంనగర్ లోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో మాలల ఐక్యత అభివృద్ధి సమావేశం జరుగుతున్నందున అధిక సంఖ్యలో మాలలు, ఉద్యోగులు, మేధావులు, రిటైర్డ్ ఉద్యోగులు న్యాయవాదులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, సెంటర్ ఫర్ దళిత స్టడీస్ చైర్మన్ మల్లెపల్లి లక్ష్మయ్య, రిటైర్డ్ ఐపీఎస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ మంత్రి సుద్దాల దేవయ్య తదితరులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో మాలల ఐక్యత అభివృద్ధి సలహాదారులు మేడి రాజా వీరు, నక్క రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- పాల్గొన్న కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్**

**కరీంనగర్, అక్టోబర్ 29(నినాదం న్యూస్)**



కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కొత్తపెల్లి మండలంలోని, ఎలగందల్ గ్రామంలో పిఏసిఎస్ చైర్మన్ పెండ్యాల శ్యామ్ సుందర్ రెడ్డితో కలిసి, ఐకేపీ సెంటర్ వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు మడుపు మోహనాచారి , కొత్తపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్ , కొత్తపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షులు గుండ మల్లేశం, గ్రామ అధ్యక్షులు ఆరె మల్లేశం, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బీరం అంజనేయులు, సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## తెదేపా సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలి

**- రాష్ట్ర నాయకులు ముత్తినేని సైదేశ్వర రావు**

**కోదాడ,అక్టోబర్ 29 (నినాదం న్యూస్):**
తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకులు ముత్తినేని సైదేశ్వర రావు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని వారి నివాసంలో నియోజ కవర్గ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ పట్ల నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో కాకుండా దేశవ్యాప్తంగా నేటికీ ప్రజల్లో చెరగని అభిమానం ఉన్నదని నాయకులు గ్రామ, గ్రామాన గడప,గడపకు తరలి వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పండుగ వాతావరణం లో చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ రాష్ట్ర కార్యదర్శి బయ్యానారాయణ తదితరులు పాల్గొనారు.



# క్రీడలపై కొరవడిన ఆసక్తి...



(మొదటిపేజీ తరువాయి..)
ఆరోగ్యంగా ఉంటారు. నలగొండ జిల్లాలో 1483 ప్రభుత్వ పాఠశాలలు ,సూర్యాపేట జిల్లాలో 1266 పాఠశాలలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 729 ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయి. పాఠశాల విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వ్యాయామ ఉపాధ్యాయులు లేరు .ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 5215 ప్రైవేట్ పాఠశాలలు ఉండగా 3782 పాఠశాలలో క్రీడా ప్రాంగణాలు లేవు. ఈ క్రమంలో విద్యార్థులు క్రీడల్లో రాణించడం ఎంత మేరకు సాధ్యపడుతుందో అర్థమవుతుంది ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యకే పరిమితమైన విద్యార్థులు పిల్లలపై దృష్టి సారించలేకపోతున్నారు. చదువుకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో క్రీడలకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వవలసిన విద్యార్థులు పలు కారణాలతో క్రీడల్లో రాణించలేకపోతున్నారు. వ్యాయామ విద్యకు ప్రభుత్వం పెద్దపీట విస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదు .ముఖ్యమైన రోజుల్లోనే క్రీడలు నిర్వహిస్తున్నారు. జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలలో పోటీలు నిర్వహిస్తున్నప్పుడు ప్రాక్టీస్ చేయించడం తప్ప మిగిలిన రోజులలో క్రీడలపై శ్రద్ధ చూపకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేయడం లేదు. గ్రామంలో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలకు కూడా అంతంతమాత్రంగానే ఉన్నాయి. సరైన నిర్వహణ లేక క్రీడాకారులు ఉపయోగించుకోవాలని పరిస్థితి నెలకొంది.

### విద్యార్థులపై ప్రభావం చూపుతున్న సెల్ ఫోన్..

సాంకేతిక విప్లవాత్మక రంగంలో మనం పురోగతి సాధిస్తున్నాం. నూతన వరవడితో ఏర్పడుతున్న టెక్నాలజీలతో అలవాటు పడుతున్నాం. అందులో ప్రధానమైనది సెల్ ఫోన్. ప్రస్తుతం ఇది లేని మనిషి కానీ ఇల్లు కానీ లేవు. అంతలా మన జీవితంలో పెనవేసుకుంది ఫోన్. మన అవసరాలకు మాత్రమే వాడుకోవాల్సిన ఫోన్ అది లేకపోతే ఏ పని చేయలేము అనే స్థితికి వెళ్ళాము. ఈ మాట ఎందుకు చెప్పాల్సి వస్తుందంటే పెద్దవాళ్లే కాదు పాఠశాలకు వెళ్లే పిల్లల దగ్గర కూడా ఫోన్లు కోకలలుగా కనిపిస్తున్నాయి. పిల్లల భద్రత కోసం అంటూ, మనమే ఫోన్ చేతికిస్తున్నాం. వాటిలో పిల్లలు నిమగ్నమై తమ ఉనికిని కోల్పోతున్నారు. విద్యార్థుల జీవితాలపై ప్రభావితం చూపటం వల్ల వారి శారీరక ఎదుగుదల కూడా ఇబ్బందిగా మారే పరిస్థితి. సెల్ ఫోన్ కి అలవాటు పడ్డ విద్యార్థి కనీసం ఆటలు ఆడేందుకు ఆసక్తి చూపడం లేదు. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాలలో ఖాళీ సమయం దొరికితే విద్యార్థులు ఏదో ఒక క్రీడా ఆడేందుకు ఆసక్తితో ఉండేవారు. కానీ ఇప్పుడు విద్యార్థులకు ఖాళీ సమయం దొరికితే ఫోన్లో ఆన్లైన్ గేముకు పరివితమవుతున్నారు. దీంతో వారి మానసిక ఎదుగుదల కూడా ప్రమాదకరంగా మారుతుంది. శారీరక దృఢత మానసిక ఎదుగుదల విద్యార్థి జీవితంలో చాలా అవసరం ఇది గుర్తించి తల్లిదండ్రులు తమ పిల్లలను ఆటలవైపు ఆసక్తి కలిగేలా వారిని ప్రేరేపించాలి.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి..)
పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10 శాతం ఇండ్లను ర్యాండంగా ఎంచుకొని డేటా వివరాలు తనకి చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్ద స్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్ సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు.సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు. సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా విరుద్ధంగా ప్రచారం చేయాలని అన్నారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారం లోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే పూర్వకతిని జిల్లా వారీగా ఏరోజుకారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు.సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేసామని, ఏ ఇండ్లు మిస్ కాకుండా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ రూపకల్పన, స్టీకర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం జరగాలని, వీరికి జిల్లా స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని, ప్రజల వివరాలకు గోపిక పాటించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎన్యుమరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు అందించాలని సీఎస్ సూచించారు. రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూసమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చరిత్రలో నిలిచిపోయే ప్రక్రియ అవుతుందని అన్నారు. సర్వే నిర్వహణ పై శాసనసభ తీర్మానం ప్రవేశపెట్టి, క్యాబినెట్ లో ఆమోదం పొంది సంబంధిత ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ సిద్ధం చేయాలని అన్నారు. సర్వే ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. సూపర్ వైజర్ లు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. సీఎస్ నుంచి క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పని చేస్తూ ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని, దేశానికే రోల్ మోడల్ విధంగా మన పని తీరు ఉండాలని అన్నారు.రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సర్వే పూర్తి చేసిన ఇంటికీ స్టిక్కర్ అంటించాలని అన్నారు. నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభమవుతుందని, నవంబర్ నెల చివరి వరకు ప్రతి ఇంటి సర్వే పూర్తిచేసే వివరాలు ఆన్ లైన్ లో పక్కాగా నమోదు చేయాలని అన్నారు.

మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్యుమరేటర్ లతో ఇంటింటి సర్వే నిర్వహిం చడం ఎంత ముఖ్యమో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి డాటా ఎంట్రీ వివరాలను ప్రాప్తి చేయడం అంతే ముఖ్యమని అన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు పై మంత్రి ఉత్తమ సమీక్షిస్తూ జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో వచ్చే దాన్యం దిగుబడి, అందుబాటులో ఉన్న గోడౌన్ సామర్థ్యం మేరకు అవసరమైతే ఇంటర్మీడియట్ గోడౌన్లను సిద్ధం చేసుకోవాలని అన్నారు. మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని, వీటిని పెంచేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్‌కి రెండు రోజుల జైలు



**కాటారం అక్టోబర్ 29 నినాదం న్యూస్):** కాటారం మండల కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ చెకప్ లో భాగంగా సోమవారం మద్యం త్రాగి ఆటో డ్రైవింగ్ చేస్తున్న మహాముత్తారం మండలం జీలపల్లి గ్రామానికి చెందిన కాపుల రాజును మంగళవారం కోర్ట్ లో ప్రవేశపెట్టగా జేఎఫ్ సీఎం భూపాలపల్లి రెండు రోజులు జైల్ శిక్ష విధించడం జరిగిందని కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు. కావున వాహనదారులు ఎవరు మద్యం త్రాగి వాహనం నడపరాదని హెచ్చరించిన్నట్లు ఎస్సై అభినవ్ తెలిపారు.

### వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో

## స్వచ్ఛతా హి సేవ


**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యం వరంగల్ లో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం లో భాగంగా ఉన్నత శ్రేణి కార్యదర్శి మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆదర్శం మేరకు ప్రధానమంత్రి స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం ప్రారంభించినందున మేర యువ భరత్ వరంగల్ (మైభారత్) ఆధ్వర్యములో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ వారు ఎనుమాముల మార్కెట్ లో నందు వ్యక్తిగత శుభ్రత తో పాటు పరిసరాల్లో శుభ్రత పాటించడం అందులో మనమే భాగస్వామ్యులు కావడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని, వ్యక్తిగత శుభ్రత, సామజిక శుభ్రత పాటించి, మన దేశాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని తెలిపినారు. ఈ కార్యక్రమం లో పి నిర్మల ఉన్నత శ్రేణి కార్యదర్శి, అన్వేష్ డి వై ఓ, బొమ్మినేని రవీందర్ రెడ్డి అధ్యక్షులు, యం వేదం ప్రకాష్ కార్యదర్శి, వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ, సి హెచ్ వీరరావు అధ్యక్షులు, కె నాగభూషణం కార్యదర్శి కాటన్ సెక్షన్, కార్యదర్శి గ్రేడ్ – 2 లు, మార్కెట్ కమిటీ ఉద్యోగులు, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ప్రయాణికులకు శుభవార్త



**చింతపల్లి, అక్టోబర్ 29 (నినాదం న్యూస్):** దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో నడుస్తున్న డీలక్స్ బస్సులలో ప్రయాణించే మహిళా ప్రయాణికులకు బహుమతులు అందజేయనున్నట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు. దేవరకొండ ఆర్టీసి డిపో లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. దేవరకొండ డిపో నుంచి హైదరాబాద్– నాగార్జునసాగర్–మాచర్ల రూట్లో నడుస్తున్న డీలక్స్ బస్సులలో ప్రయాణించే మహిళలు టికెట్ వెనకాల తమ పేరు, ఫోన్ నెంబర్ రాసి బస్సులో ఏర్పాటు చేసిన గిఫ్ట్ బాక్స్ లలో వేయాలని సూచించారు. నవంబర్ 1 నుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి లక్కీ డ్రా ద్వారా విజేతలను ఎంపిక చేసి ముగ్గురు మహిళా ప్రయాణికులకు బహుమతులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళా ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## కిచక టీచర్ అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు



**జమ్మికుంట, అక్టోబర్ 29 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి చెందిన ఒక మైనర్ బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించిన కీచక టీచర్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పట్టణ సీఐ వర గంటి రవి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి కి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు నామని సత్యనారాయణ అనే అతను జామకాయలు ఇస్తానని చెప్పి తన ఇంటి ముందు ఉన్న ఒక మైనర్ అమ్మాయిని తన ఇంటి గేటు లోపలికి తీసుకువెళ్లి ఆమె చేతులు గట్టిగా పట్టుకోవడంతో ఆ పాప అరవగా మైనర్ బాలిక తల్లి జమ్మికుంట పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మంగళవారం అతన్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు. అతను పెద్దపెల్లి జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తుండగా అతనిని పెద్దపెల్లి డీఈవో సస్పెండ్ చేసినట్లు సమాచారం.

# పీఆర్టీయూ జిల్లా కార్యవర్గంలో ఇద్దరికి చోటు

**మహాముత్తారం, అక్టోబర్ 29 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నుంచి ఇద్దరు ఉపాధ్యాయులకు పీఆర్టీయూ జిల్లా కార్యవర్గంలో చోటు లభించింది. మండలంలోని నిమ్మగూడెం పాఠశాలలో పని చేస్తున్న గూడెం పాపయ్య, యామన్ పల్లి పాఠశాలలో పనిచేస్తున్న పోతుల రమేష్ లు జిల్లా ఉపాధ్యక్షులుగా నియామకమయ్యారు. తమ ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేగురి శుభాకర్ రెడ్డి, కుసునపు కిరణ్ కుమార్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూక్య రవి నాయక్, అజ్మీర రవీందర్ ల వారు కృతజ్ఞతలు తెలిపారు.





# ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వారిని సన్మానించి కార్పొరేటర్

**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధి లోని వరంగల్ 16వ డివిజన్ ధర్మారం లో ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలి తాల్లో ప్రభుత్వ ఉద్యోగం (ఎస్ జి టి సెకండరీ (గ్రేడ్ టీచర్) ఉద్యోగం సాధించిన వారిని 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ ఘనంగా సన్మానించారు. ఎన్నో కష్టాలకు ఓర్చుకొని పట్టుదలతో ఉద్యోగాలు సాధించిన ఏలిగేటి చంద్రకళ, అయేషా తబ్బుసం, సిలివేరు అనిల్, సూరయ్య లను అభినందించారు. ఉపాధ్యాయ వృత్తి ద్వారా ఉన్నత విలువలు కలిగిన విద్యార్థులను సమాజానికి అందించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గోలి రాజయ్య, నాసం కృష్ణ, గోదాసి ఈశ్వర్, అంకేశ్వరపు సాయి, బొల్లం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులకు అండగా ఉంటా..

**ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం ...**

- కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా
- అల్వాల్ లో కోదండరాంకు అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఆత్మీయ సన్మానం





**అల్వాల్, అక్టోబర్ 29 (నినాదం న్యూస్):** జిహెచ్ఎంసి ఔట్ సోర్సింగ్ కార్మికులకు అండగా ఉంటానని, కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పై పోరాడుతానని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం చెప్పారు. మంగళవారం అల్వాల్ లో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో అల్వాల్ జిహెచ్ఎంసి ఔట్ సోర్సింగ్ సిబ్బంది నిర్వహించిన ఆత్మీయ సన్మానం కార్యక్రమానికి ఎమ్మెల్సీ కోదండరాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటానని కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా పోరాడతానని ఆయన తెలిపారు. పర్మినెంట్, తాత్కాలిన సిబ్బంది, కార్మికులందరికీ తేడా లేకుండా సమాన పనికి, సమాన వేతనం ఇచ్చే విధంగా ప్రభుత్వంను కోరుతానని కోదండరాం స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ విభాగాల కార్మిక నేతలు కార్మికులు ఆయనను ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. ఈ క్రమంలో అల్వాల్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీని ఆయన సమక్షంలో ప్రకటించి వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జే ఏ సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారం లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాదు సత్యం గౌడ్, ఆకుల శ్రీనివాస్, జగదీష్, అశోక్ రెడ్డి, అల్వాల్ ఔట్ సోర్సింగ్ యూనియన్ ప్రెసిడెంట్ ముత్యాల వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు ఏ రాజు, జనరల్ సెక్రెటరీ బి ఐ శ్రీనివాస్, యూనియన్ నాయకులు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల పెంపు విరమణతో బీఆర్ఎస్ సంబరాలు

**జమ్మికుంట, అక్టోబర్ 29 (నినాదం న్యూస్)** విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున నిలబడి చార్జీలు పెంచకుండా నిలువరించినందుకు హుజరాబాద్ నియోజకవర్గం లోని రైతులతో పాటు ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం సాయంత్రం అంబేద్కర్ చౌరస్తాలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ చార్జీల పేరిట 18,500 కోట్లు తెలంగాణ ప్రజలు, రైతులపై భారం వేయాలని చూసిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ పోరాటంతోనే ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతే బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుంది అన్నారు. ఇది తెలంగాణ పార్టీ విజయం కాదని తెలంగాణ ప్రజల విజయమని అన్నారు. అనంతరం ఒకరికొకరు సీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. సింగిల్ విండో చైర్మన్ ఎడవల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, అపరాధ ముత్యం రాజు ముక్క రమేష్, కేసిరెడ్డి లావణ్య, సుశీల, నాయకులు ఇమ్రాన్, మైకేల్ తదితరులు పాల్గొన్నారు.



## మానవసేవే మాధవసేవ.....



**కొల్చారం అక్టోబర్ 29 ( నినాదం న్యూస్)** ప్రజలకు సేవ చేయాలనే కోరిక ప్రతి ఒక్క వ్యక్తి లో ఉండాలని,ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింతగా పెంచాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ ఎమ్మెస్సార్ యువసేన అధ్యక్షులు మన్య సాయి చరణ్ కు సూచించినట్లు తెలిపారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం సంగాయపేట గ్రామానికి చెందిన మన్నె సాయిచరణ్ ఎంఎస్ఆర్ యువసేన ద్వారా ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నారు. తన యువసేన ద్వారా ఇటీవల పలు గ్రామాలలో శ్రీ దుర్గా భవాని మాత విగ్రహాలను ఇప్పించారు. అలాగే దుర్గామాత మంటపాల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేశారు. దేశ నాయకుల విగ్రహాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా మంత్రి పిలుపుమేరకు ఎమ్మెస్సార్ యువసేన అధ్యక్షులు మన్నె సాయిచరణ్ సంగారెడ్డిలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువకుడు ఉత్సాహవంతుడు, భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను వారికి నా ఆశీస్సులు ఉంటాయని తెలిపారు అన్నారు.

## వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా పల్ల వాసు....



**సుల్తానాబాద్, అక్టోబర్ 29 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా ప్ర ముఖ వ్యాపారవేత్త, రైస్ మిల్లర్ పల్ల వాసు నియ మించినట్టు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిం ది. తన నియమకానికి సహకరించిన పెద్దపల్లి ఎ మ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, గ్రంథా లయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, తోపాటు కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప దవ తరగతి మిత్రులు మంద శ్రీనివాస్ గౌడ్, అ మిరిశెట్టి శ్రీనివాస్, అభిలాష్ శ్రీనివాస్, పళ్ళ శ్రీని వాస్, తో పాటు మిత్రులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## వసతి గృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 29( నినాదం):** పెద్దపల్లి మండలం రంగంపల్లి బీసీ బాలుర కళాశాల వసతి గృహాన్ని మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లో సమస్యల గురించి ఆరా తీశారు. వార్డెన్ అందుబాటులో ఉంటున్నారా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సమస్యలేమైనా ఉన్నాయా అని విద్యార్థులను అడిగారు. పారిశుధ్యం, స్టడి అవర్స్ గురించి ఆరా తీశారు. వసతి గృహంలో వసతులు, భోజనం నాణ్యత వివరాలను కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

## మీర్జంపేట పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్.

**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 29( నినాదం ):** శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న బి.శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు శ్రీనివాస్ అధికారులకు సమాచారం అందించకుండా విధులకు గైర్హాజరు కావడం, అనుమతి లేకుండా సెలవు పై వెళ్లడం గమనించి పై అధికారులు పలుమార్లు మెమోలు జారీ చేశారని కలెక్టర్ పేర్కొన్నారు.ఉన్నతాధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా, విధులలో చేరమని అక్టోబర్ 26న చివరి అవకాశం ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి ని విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నామని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ప్రహరీ నిర్మాణ పనులు వేగవంతం....

### వార్డు ప్రజల ఆశయం నెరవేరుస్తున్న 19వ వార్డ్ కౌన్సిలర్....

### నిత్యం అభివృద్ధి పనుల్లో దూసుకుపోతున్న బెక్కం అంజమ్మ, ప్రశాంత్....



**పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 28 (నినాదం):** మున్సిపల్ పరిధిలోని 19 వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ బెక్కం అంజమ్మ,ప్రశాంత్ గత నాలుగు రోజుల క్రితం బండారి కుంటలోని వినాయక షెడ్ పహారి గోడ నిర్మాణం పనుల కొరకు రూ,2 రెండు లక్షల విరాళంతో భూమి పూజ చేశారు.పహారి గోడ పనులను మంగళవారం నిర్మాణ పనులు బెక్కం అంజమ్మ,ప్రశాంత్ ల పర్యవేక్షణలో పనులను వేగవంతంగా కొనసాగిస్తున్నారు.బండారుకుంట వార్డు ప్రజల చిరకాల స్వప్నం తొందర్లో నెరవేరబోతుందని వార్డు ప్రజలు అనుకుంటున్నారు.ఈ సందర్భంగా బెక్కం అంజమ్మ,ప్రశాంత్ మాట్లాడుతూ,బండారికుంట మహిళ సోదరీ మణులు దసరా పండగకు బతుకమ్మలు ఆడుకోవడానికి సౌకర్యార్థంగా ఉండేందుకు సొంత ఖర్చులతో పారి గోడలు నిర్మిస్తున్నందుకు సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి బాలయ్య,వడ్డేపల్లి రాజు,బొంకూరి కవిత,సంపత్ వరలక్ష్మి,రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిభిరానికి విశేష స్పందన..



**పెద్దపల్లి, అక్టోబర్ 29(నినాదం)** లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ డా.భాస్కర్ మాడేకర్ ఉదార నేత్ర వైద్యాశాల రేకుర్తి వారి సౌజన్యంతో మంగళవారం పెద్దపల్లి అమర్ చంద్ కల్యాణమంటపం లో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిభిరానికి విశేష స్పందన లభించిందని లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ వేల్పుల రమేశ్ తెలిపారు. లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మాడేకర్ ఉదార నేత్ర వైద్యాశాల రేకుర్తి చైర్మన్ లయన్ కొండా వేణు మూర్తి పి.డి.జి.మరియు వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ పి. డి.జి.వాళ్ల సహకారంతో నిర్వహించిన ఈ నేత్ర వైద్య శిబిరంలో 124 మంది కి పైగా హాజరైయ్యారు.కంటిలో శుక్లాలు ఉండి కంటి చూపు మందగించిన 80 మందికి ఆపరేషన్ అవసరం ఉన్నట్లు గుర్తించారు.43 మందిని బస్సులో రేకుర్తి నేత్ర వైద్యాశాలకు తరలించారు.త్వరలో మిగిలిన 37 మందిని రేకుర్తి కంటి హాస్పిటల్ కు పంపించి వారికి శత్ర చికిత్స అందిస్తామని తెలిపారు.ఉచిత నేత్ర వైద్య శిభిరానికి హాజరైనా వారికి లయన్ వేల్పుల ప్రశాంతి ఆర్థిక సహాయంతో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు.ఈ ఉచిత నేత్ర శిబిరంలో రేకుర్తి హాస్పిటల్ సిబ్బంది ప్రభాకర్, లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ వేల్పుల రమేశ్, సెక్రటరీ లయన్ బోడకుంట రాంకిషన్, ట్రెజరర్ లయన్ మీసాల సత్యనారాయణ,రిజియన్ చైర్మన్ వేల్పూరి సంపత్ రావు,జోన్ చైర్మన్ %=%.సుష్మ, క్లబ్ సీనియర్ సభ్యులు లయన్ కావేటి రాజగోపాల్,లయన్ రేకులపల్లి శశాంక,లయన్ బండ ప్రసాద్ రావు,లయన్ గంట్ల రాంచంద్రా రెడ్డి, లయన్ కె.మహేందర్ రావు, లయన్ గర్రెపల్లి సంపత్ కుమార్, లయన్ వనపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో శానిటేషన్ సమస్యలు తలెత్తకుండా వ్యవహరించాలి



**బెల్లంపల్లి అక్టోబర్ 29 (నినాదం న్యూస్)ఫ** బెల్లంపల్లి పట్టణంలో శానిటేషన్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని,అదేవిధంగా వార్డులలో మంచినీటి సమస్యలు లేకుండా చూడాలని మున్సిపల్ అధికారులతో చైర్ పర్సన్ జక్కుల శ్వేత మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మున్సిపల్ అధికారులతో మాట్లాడుతు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిరంతరం అందుబాటులో ఉంటు సేవలు అందించాలని తెలిపారు.అదేవిధంగా వార్డులలో ఎక్కడైనా మంచినీటి సమస్య తలెత్తినా,సానిటేషన్ సమస్యలు వెలువడిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొని ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు,డిఈ సాయికిరణ్,టిపిఓ చంద్రశేఖర్,సానిటేషన్ ఇన్ స్పెక్టర్ వైకుంటం,మేనేజర్ చిట్టిబాబు,ఆర్ఓ ప్రవీణ్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 335 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి , అక్టోబర్ 29( నినాదం):** ఖరీఫ్ లో ధాన్యం సేకరణ కోసం జిల్లాలో 335 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 249 కేంద్రాలు, 84 ఐకెపి , 2 హెచ్.ఏ.సి.ఏ కలిపి 335 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని పేర్కొన్నారు. రైతులు భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకుని రావాలని సూచించారు. ధాన్యం శుభ్రం చేయడం, నిర్ణీత తేమ శాతం వచ్చేలా ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## నూతన భవనంలో వైర్ల చోరీ



**చేవెళ్ల అక్టోబర్ 29 (నినాదం న్యూస్ ):** చేవెళ్ల పట్టణ కేంద్రంలోని హైదరాబాద్ బీజాపూర్ రోడ్డు పక్కన నూతనంగా నిర్మిస్తున్న టాటూ కమర్షియల్ బిల్డింగులు లో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు విద్యుత్ వైర్ లను దొంగలించారు. సీసీటీవీ ఫుటేజ్ లో విద్యుత్ వైర్లను దొంగిలిస్తున్న దుండగుల దృశ్యాలు రికార్డు అయ్యాయి.యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కూరగాయల మార్కెట్ కు రాజకీయ నాయకుల పేర్లు వద్దని వినతి



**బెల్లంపల్లి అక్టోబర్ 29 (నినాదం న్యూస్)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని నూతన ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ కు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు నామకరణం చేయాలని ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్,ఎన్ సి పి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి,తాహసిల్దార్ లకు మంగళవారం వినతి పత్రాలు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతు ఈనెల 27న బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో బెల్లంపల్లి కూరగాయల మార్కెట్ కు కాకా గడ్డం వెంకట స్వామి పేరు పెట్టాలని కౌన్సిల్ తీర్మానించడం బాధాకరమని,ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులు మన్ననలు పొందడానికి ఆ పార్టీ నాయకులు పేర్లు పెట్టడం సమంజసం కాదని అన్నారు. వ్యక్తుల పేర్లు కాకుండా వ్యవస్థలో మార్పు తెచ్చి దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన పేదల పెన్నిధి,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి,రిజర్వేషన్ల ప్రదాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు కూరగాయల మార్కెట్ కు పెడితే ఈ నియోజకవర్గంలోని అన్నివర్గాల ప్రజలు,రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా ఏకీభవిస్తారని అన్నారు. రాజకీయ రంగు పులిమినట్లు అవుతుందని, ఇతర పార్టీలు అధికారంలోకి వస్తే ఇదే తంతు కొనసాగుతు ఆ రాజకీయ పార్టీల నాయకులు పేర్లు పెట్టుకుం టారని ఈ తంతును ఇక్కడితోనే ముగింపు పలకాలని కోరుతున్నామని అన్నారు.ఇప్పటికైనా మున్సిపల్ పాలకవర్గం, సంబంధిత అధికారులు రాజకీయాలకు అతీతంగా ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ కు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరును నామకర ణం చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మార్కెట్ లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ యు పట్టణ,మండల కార్యదర్శులు ఆరెపల్లి రమేష్,ఆరెపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వన్య ప్రాణులను వేటాడితే చట్టరీత్యా చర్యలు.

## అటవీ సంపద, వన్య ప్రాణుల సంరక్షించుకోవడం అందరి బాధ్యత

**ఆసిఫాబాద్ , అక్టోబర్ 29(నినాదం న్యూస్ ) :** వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ అన్నారు. మంగళవారం రోజున జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అటవి సంపద , వన్య ప్రాణులను సంరక్షించుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. జిల్లాలో సిర్పూర్( టి )మండలం బెంగాలీ క్యాంపు కు చెందిన 8 మంది వ్యక్తులు ఆడవి పందిని హతమార్చిన ఘటనలో ఏడుగురిని రిమాండ్ చేసినట్లు తెలిపారు.ఒకరు పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. అడవిలో అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి అడవి జంతువులను వేటాడుతున్నారనన్న విశ్వాసనీయ సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు రెక్కి నిర్వహించినట్లు తెలిపారు వచ్చిన . సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు గ్రామంలో లోని నిందుతుల ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో ఒక వ్యక్తి ఇంట్లో అడవి పంది మాంసం లభ్యమైనట్లు ఆయన తెలిపారు. అతని విచారించగా జరిగిన



సంఘటనపై పూర్తి వివరాలు సేకరించామన్నారు. దీంతో వారు అడవి పంది తలను,కాళ్లను అటవీ ప్రాంతంలో పడవేసినట్లు తెలిపారు. అటవీ పందిని వేటాడి హతమార్చిన వారిలో వ్యక్తుల్లో ఇద్దరు వ్యక్తులు తరచుగా అటవీ జంతువులను వేటాడుతామని ఒప్పుకున్నారని పేర్కొన్నారు. ఏడుగురిని కాగజ్నగర్ ఫారెస్ట్ డివిజన్ కార్యాలయానికి తీసుకురాగా కొంతమంది గుంపులుగా వచ్చి,వారికి మద్దతుగా కార్యాలయం ముందు ఆందోళన చేసి విధులకు అటంకం కలిగించారని తెలిపారు.వీరి పైన కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అటవీ జంతువులను అడవి సంరక్షించుకుంటేనే మానవ మనుగడ సాధ్యం అవుతుందని తెలిపారు. అటవీ జంతువులను వేటాడేవాళ్లు సాయంత్రం ఐదు గంటలు తరువాత ఉదయం 5 ముందు విద్యుత్ తీగలు అమార్చి తీసివేస్తున్నారని తెలిపారు. అటవీ పందిని హతమార్చిన వేటగా ళ్లను తమ శాఖ అధికారులు ఎలాంటి వేధింపు లకు గురి చేయలేదనిఅన్నారు , నిందితులను కొట్టలేదని ఎలాంటి అపోహలను నమ్మవద్దని పేర్కొన్నారు. తమ శాఖ సిబ్బంది ప్రత్యేకంగా రాత్రి పూట విధులు నిర్వహిస్తున్నారన్నారు. అటవీ ప్రాంతంలో ఆక్రమంగా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయడంతో గతంలో అనేకమంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని తాడోబా లో వన్యప్రాణాలను సంరక్షించుకుంటున్నారని అదేవిధంగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో సైతం వన్యప్రాణాలను రక్షించుకోవాలని కోరారు. వన్యప్రాణాలను వేటాడితే ఎంతటి వారైనా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలు అటవీశాఖ అధికారులకు సహకరించాలని కోరారు.

### పదవి విరమణ కార్మికులకు

# పెంచిన గ్రాట్యూటీ ఇవ్వాలి



**బెల్లంపల్లి అక్టోబర్ 29 (నినాదం న్యూస్)** సింగరేణి రిటైర్డ్ కార్మికులకు పెంచిన గ్రాట్యుటీ చెల్లించాలని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్,జెఎసి కార్మిక సంఘాల నాయకులు సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు డబ్ల్యూ సి ఎల్ లో కార్మికులకు 2017నుండి2018 గ్రాట్యుటీ చెల్లింపు పెంపు విషయంపై కోర్టులో కేసు వేసారని,అయితే కోర్టు తీర్పు ప్రకారంగా 2016జనవరి నుండి గ్రాట్యూటీ పెంచి ఇవ్వాలని తీర్పు ఇచ్చింది,కానీ ఆ తీర్పు ఆధారంగా 2017లో సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అధికారులకు10లక్షల గ్రాట్యుటీ సీలింగ్ తీసివేసి అధికారులకు 20లక్షల గ్రాట్యుటీ చెల్లిస్తున్నారని,ఢిల్లీ హైకోర్టు,సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారంగా సింగరేణిలో 3వేల 816మంది రిటైర్డ్ కార్మికులకు కూడా 20లక్షల గ్రాట్యుటీ చెల్లించాలని అదేవిధంగా 2023,24 సంవత్సరాలలో పదవీవిరమణ కార్మికులకు లాభాల వాటా,దీపావళి బోనస్,టరిమినల్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని కోరారు.అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన కార్మికుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు టి మణి రాం సింగ్,అంబాల మహేందర్,ఎం పోషమల్లు,నీరటి రాజన్న,గోకర్ల శంకర్,జస్పాల్ సింగ్,ఆవుల సుధాకర్,ఆవాల మధుసూదన్ రెడ్డి,చందు,ఖాసిం ఖాన్ తదితరులు ఉన్నారు

## అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరణ

**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 29 (నినాదం)** పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్‌గా (రెవెన్యూ) డి.వేణు మంగళవారం జిల్లా కలెక్టరేట్లో బాధ్యతలు స్వీకరించారు. తాజా బదిలీల్లో భాగంగా ఆసిఫాబాద్ నుంచి ఇక్కడికి వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ కోయ శ్రీ హర్షను అదనపు కలెక్టర్ వేణు మర్యాద పూర్వకంగా కలిశారు.

# కుళ్ళిన కోడిగుడ్లు.. కాలం చెల్లిన పాల ప్యాకెట్లు, అంగన్వాడీలకు సరఫరా..!


## కాంట్రాక్టర్ల ఇష్ట రాజ్యం. కొరవడిన పర్యవేక్షణ.

**ఆసిఫాబాద్ , అక్టోబర్ 29, (నినాదం న్యూస్ ) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు కుళ్ళిన కోడిగుడ్లు, కాలం చెల్లిన పాల ప్యాకెట్లు కాంట్రాక్టర్లు సరఫరా చేస్తున్నారు. జిల్లాలో 05, ఆసిఫాబాద్, వాంకిడి, జైనూర్, సిర్పూర్( టి) , కాగజ్నగర్ ఐసిడిఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి. ఇందులో మూడు ప్రాజెక్టులకే ఐసిడిఎస్ రెగ్యులర్ సి.డి.పి.ఓ.లు ఉన్నారు. ఆసిఫాబాద్, వాంకిడి ఐసిడిఎస్ ప్రాజెక్టులు ఇన్చార్జిలతోనే కొనసాగుతున్నాయి. జిల్లాలోని 973 అంగన్వాడీ కేంద్రాలు కొనసాగుతున్నాయి. కాగా ఈ కేంద్రాలకు నిత్యవసర సరుకులైన పాలు, గుడ్లు , బియ్యం , పప్పులు, నూనె, కారం, పసుపు, బాలామృతం, తదితర నిత్యవసర వస్తువులు అంగన్వాడీ కేంద్రాలలో చిన్న పిల్లలకు, గర్భిణీలకు , బాలింతలకు, కిశోర బాలికలకు పౌష్టికాహారం అందించాల్సి ఉంది. కానీ జిల్లాలో చాలా అంగన్వాడీ కేంద్రాలు తెరవకుం డానే, తెరిచిన అరకొర పౌష్టికాహారం అందించడంలో విఫలమవుతున్నాయి. కాగా అక్టోబర్ నెలలో జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు కుళ్ళిన కోడిగుడ్లు, కాలం చెల్లిన పాల ప్యాకెట్లు కాంట్రాక్టర్ సరఫరా చేశాడు. కుళ్ళిన కోడిగుడ్లు, కాలం చెల్లిన పాల ప్యాకెట్లను తీసుకోవడానికి అంగన్వాడీ టీచర్స్ నిరాకరించినప్పటికీ వస్తువుల సరఫరా చేసే కాంట్రాక్టర్లు బెదిరింపులకు గురి చేస్తూ, బలవంతంగా అవసరముంటే తీసుకోండి లేకుంటే లేదు అనే విధంగా అంగన్వాడీ టీచర్లతో మాట్లాడుతున్నట్లు ఆరోపణలు వెలువడు తున్నాయి . కాంట్రాక్టర్ లు అంగన్వాడి టీచర్లపై దబాయిస్తూ బలవంతంగా చెడిపోయిన వస్తువులను అంటగడుతున్నారు. కాగా కొన్ని అంగన్వాడి కేంద్రాలకు వస్తువులు సరఫరా చేయకుండానే సరఫరా జరిగినట్లు రికార్డుల్లో చూపిస్తూ అక్రమంగా బిల్లులు పొందుతున్నట్లు సమాచారం.

### కేంద్రాలపై పర్యవేక్షణ కరువు..!

జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షించాల్సిన సూపర్వైజర్ లు,సిడిపిఓలు తనిఖీలు చేపట్టకుండానే అంగన్వాడీ కేంద్రాలలో వస్తువులు వినియోగమైనట్లు సర్టిఫికెట్లు ఇస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. వీటి ఆధారంగానే జిల్లా అధికారులు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులు జరుగుతున్నాయి. ఈ అక్రమాలలో అధికారులకు మామూళ్లు అందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అధికారుల కనుసన్న ల్లోనే ఈ అక్రమ






వ్యవహారమంతా కొనసాగుతున్నది. కుళ్ళిన కోడిగుడ్లు, కాలం చెల్లిన, పాల ప్యాకెట్లు, బాలామృతం నిత్యావసర సరుకులుతో కిషోర్ బాలికలకు,గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం పేరిట అందిస్తున్నారు. కాలం చెల్లిన వస్తువులు కుళ్లిన కోడిగుడ్లు వలన కొన్నిచోట్ల బాలింతలు, గర్భిణీ స్త్రీలు, కిశోర బాలికలు, 0-6బాలబాలికలకు ఈ పౌష్టికాహారం పేరిట అందించిన ఆహారం వలన అనారోగ్యానికి గురి అయినట్లు సమాచారం. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చించి గ్రామీణ ప్రాంత గర్భిణీలకు,కిశోర బాలికలకు,బాలింతలకు, బాలబాలికలకు పౌష్టికాహారం అందించాలన్న సదుద్దేశంతో అంగన్వాడి కేంద్రాలు ప్రారంభిస్తే,అధికారులు కాంట్రాక్టర్ లు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారు. ఈ విషయమై జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్, భాస్కర్ ను వివరణ కోరగా నాసిరకం వస్తువులు, కుళ్ళిన కోడిగుడ్లు, కాలం చెల్లిన పాల ప్యాకెట్ల సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ల బిల్లులు నిలిపివేసి,చర్య తీసుకుంటామని తెలిపారు.వారికి సహకరించిన సిడిపిఓ లపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుళ్ళిన కోడిగుడ్లు కాలం చెల్లిన పాల ప్యాకెట్ల తో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోర బాలికలు, 0- 6బాలబాలికలు అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉందని ఇటువంటి వాటిని ఉపేక్షించే లేదని తెలిపారు.